స్పీకర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మల్లాపూర్, జూన్ 9 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో జరుగుతున్న నవమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు జి. శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, సాయిజన్ శేఖర్, రమేశ్, శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాసుడి కల్యాణం



శ్రీనివాసుని కల్యాణోత్సవ వేడుక

నేరేడ్‌మెట్, జూన్ 9: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసి వెంకటరమణా చార్యులు ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, మేళ తాళాలు, భాజా భజంత్రీలు, వేదపండితుల మంత్రోత్సారణ నడుమ స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కాల్యాణోత్సవంలో సుమారు 25 జంటలు పాల్గొన్నారు, భక్తులకు ఆలయ కార్యనిర్వణానాధికారి ఏ.రవీంద్ర రెడ్డి, క్లర్క్ సుధాకర్ సంద్ర తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేణు, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కీసర, జూన్ 9: కీసర జడ్పీ ఉన్నత పాఠశాల్లో 1998-99 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, నాటి ఉపాధ్యాయులతో కలిసి ఆదివారం కీసరలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం రజతోత్సవాన్ని నిర్వహించారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వచనం పొందారు.

ఆకట్టుకున్న నృత్యప్రదర్శనలు

కళాకారుల నృత్యప్రదర్శన

ఉప్పల్, జూన్ 9: వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ లోని శిల్పారామంలో ఆదివారం ఆంధ్రనాట్యం నృత్యప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. అలరింపు, వినాయక కౌతం, గంగాధర, ఆగణిత, నిన్ను మించిన, సరస్వతి, దశావతారాలు, తిల్తాన, నవగ్రహాలు, ప్రవేశదరువు, తదితర అంశాలలో ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అక్షయచర్య, నందిత, హరిక రెడ్డి, ఆధ్వయ, చతుర్వి, మనస్విని, వర్ష, శ్రీనిధి, అదితిదాస్, శ్రీనిధి, సిరిరెడ్డి, వరలక్ష్మి, సహస్ర, శ్రద్ధ, ప్రతీక పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంక్షేమం కోసం కృషి



సమావేశానికి హాజరైన ప్రతినిధులు

ఉప్పల్, జూన్ 9: బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ లోని శ్రీసాయిత్రిశక్తి పీఠంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. తిరుపతి నుంచి శ్రీబాలజీ, శ్రీబాలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమ వేదిక అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, అనేక పథకాలతో బ్రాహ్మణులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని బ్రాహ్మణులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాసులు మాట్లాడుతూ ఐటీరంగంలోని బ్రాహ్మణులకు సత్కార మహోత్సవం నిర్వహిస్తామన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిషన్‌రావు, పావనిశర్మ, సహకార్యదర్శి మల్లికార్జునరావు, చొడవరకు శ్రీనివాస్, శారదా, ఉజ్వలాకుమారీ, రమణి, ఫణిభూషణ్, రాఘవ, చంద్రశేఖర్, సురేష్, రాజేశ్వర్‌రావు, వేణుగోపాల్‌శర్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, జూన్ 9: మేడ్చల్ మండల పరిధిలోని 11కేవీ రాజబొల్లారం, వెంకటేశ్వర గుట్ట ఫీడర్ల పరిధిలో సోమవారం రాజబొల్లారం, వివాలా ప్యాకర్స్, బేవరేజెస్, బెయిలీ వాటర్, వెంకటేశ్వర గుట్ట, శ్రీకృష్ణ స్టోన్స్, టాటా మోటార్స్, మమతా మసాల ప్రాంతాలకు ఉదయం 10 సాయంత్రం 5 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ శశిధర్ రెడ్డి తెలిపారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటా...

బాలానగర్, జూన్ 9: అధైర్యపడొద్దు అండగా ఉంటానని బీఆర్ఎస్ నేత రాజ్ కుమార్‌గౌడ్‌కు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా కల్పించారు. ఆదివారం మూసాపేటలోని ఆయన నివాసానికి తూము శ్రావణ్‌కుమార్‌తో కలిసి వెళ్లి రాజ్‌కుమార్‌గౌడ్‌ను పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సమస్యలు వచ్చినప్పుడు సతమతం కాకుండా సమన్వయంతో వ్యవహరించినప్పుడే ఆ సమస్యలు ఏదో ఒక విధంగా పరిష్కారం కావడానికి మార్గం సులవు అవుతుందన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ఉప్పల్, జూన్ 9 : నాచారం జాన్సన్ గ్రామర్ స్కూల్ ప్రాంతంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమానికి కృషిచేస్తున్నామని చెప్పారు. కాలనీల్లో రోడ్డు పనులను పూర్తిచేసి, పలు సమస్యలను పరిష్కరించడానికి ప్రణాళికతో ముందుకుసాగుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, బుచ్చన్నగౌడ్, శ్రీనునాయక్, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, జూన్ 9: భవిష్యత్ తరాల కోసం రాజ్యాంగ నిర్మాతగా సామాజిక న్యాయం కోసం పోరాడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్తగా చదువుకు దూరమై దుర్భర జీవితం గడుపుతున్న పీడిత దళిత కోసం శ్రమించిన యోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను యువత ముందుకు తీసుకుపోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తాలో అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, సాయిజన్‌శేఖర్, మాజీ కార్పొరేటర్లు జి. శ్రీనివాస్‌రెడ్డి, కొత్త రామారావు, అంజయ్య, ఎమ్మార్పీస్ నాయకుడు బాబు మాదిగ, బీఆర్ఎస్ నాయకులు అరుంధతి సక్షేమ సంఘం సభ్యులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

మల్లాపూర్, జూన్ 9: ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షుడు తాడూరి గగన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం ఆదివారం ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలనారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకు ప్రత్యే కమిటీ ఏర్పాటు చేసి ఉచిత బస్‌పాస్, ఆరోగ్య బీమాను ఇవ్వాలని,మెడికల్ కార్డు, ప్రతీ నెల పింఛన్, ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధిని కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి నర్సింహారెడ్డి, సభ్యులు వీరాచారి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఈసీఐఎల్ చౌరస్తాలోని మాట్లాడుతున్న ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు గగన్‌కుమార్

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, కార్మికులు

బీఆర్‌టీయూతోనే కార్మికుల సమస్యల పరిష్కారం

మేడ్చల్, జూన్ 9 : బీఆర్‌టీయూతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. ఈనెల 20న మేడ్చల్ పారిశ్రామిక వాడలోని రాణె ఇంజిన్ వాల్వ్స్ ఉద్యోగుల సంఘం ఎన్నికల జరుగనున్న సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో ప్రభాకర్ ఆధ్వర్యంలో కంపెనీ కార్మికులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌టీయూ కార్మికులకు వెన్నంటి నిలిచి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. రాణె ఇంజన్ వాల్వ్స్ యూనియన్ ఎన్నికల్లో బీఆర్‌టీయూ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డిని చక్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఆయన కార్మికుల కోసం ముందుండి పోరాటం చేస్తారని, గతంలో మెరుగైన వేతనం, కార్మికుల సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రధాన కార్యదర్శి నర్సింహచారి, కార్మిక సంఘం సీనియర్ నాయకులు విఠల్, రమేశ్, శ్రీనివాస్, వీఎన్ చారి, యాదగిరి, గోపాల్, శ్రీనివాస్, సుధాకర్, చంద్రశేఖర్, వెంకట్‌రావు, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ఆనంద్‌కుమార్, లింగేశ్వర్‌రావు, జీవన్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చదువు ప్రాముఖ్యతను తెలిపేందుకే బడిబాట

డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావ అరుణ

మాదాపూర్, జూన్ 9: మాదాపూర్ గోకుల్ ప్లాట్స్‌లోని డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావ అరుణ మాట్లాడుతూ.. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి వలంటీర్లు, విద్యార్థులతో కలిసి విద్యపై అవగాహన కల్పించేందుకు 'బడిబాట' కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, వెంకటరమణ కాలనీతోపాటు వీకర్ సెక్షన్ కాలనీల్లో వలంటీర్లు, విద్యార్థులతో కలిసి తిరిగి పిల్లల తల్లిదండ్రులకు విద్యప్రాముఖ్యతను వివరించారు. దీంతో పలువురు తల్లిదండ్రులు వారి చిన్నారులకు విద్యను అందించడానికి ఒప్పుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ హాస్పిటల్ వైద్యులు కల్యాణ్, జేఎన్‌టీయూ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బడిబాటలో భాగంగా డ్రీమ్ ఫర్ సొసైటీ సభ్యులతో కలిసి కాలనీ, బస్తీల్లో తిరుగుతూ విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తున్న డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావ అరుణ

వీధి కుక్కలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు

శ్రీకృష్ణానగర్, సత్యసాయికాలనీలో వీధి కుక్కలను పట్టుకుంటున్న మున్సిపల్ సిబ్బంది. చిత్రంలో కమిషనర్ సత్యనారాయణరావు

దుండిగల్,జూన్9:వీధి కుక్కల వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణరావు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని డీ.పోచంపల్లి, 10వ వార్డులోని శ్రీకృష్ణానగర్, సత్యసాయికాలనీలో శనివారం వీధి కుక్కలు 15నెలల చిన్నారి ఆరుషిపై దాడికి పాల్పడి గాయపరిచిన నేపథ్యంలో ఆదివారం కమిమీషనర్ సత్యనారాయణరావు బ్లూ క్రాస్ సొసైటీ వారిని సంప్రదించి యానిమల్ కంట్రోల్ బర్త్ వ్యాన్ (డాగ్స్ క్యాచ్ వ్యాన్) పిలిపించి, మున్సిపాలిటీ అన్ని వీధుల్లో ఉన్న కుక్కలను పట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీధి కుక్కల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కుక్కల బెడదను నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదే విధంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా కుక్కల సమస్య ఉన్నట్లైతే 99487 9555, 95427 15377 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే బ్లూ క్రాస్ సొసైటీ వారి ద్వారా కుక్కలు తీసుకొపోయి ట్రీట్ మెంట్ ఇప్పించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

అక్రమ నిర్మాణం.. ఆపై చెట్ల నరికివేత

జగద్గిరిగుట్ట, జూన్9 : ఇండస్ట్రియల్ అధికారులు, మున్సిపల్ యంత్రాంగం రెండింటి పర్యవేక్షణలో ఉన్న రంగారెడ్డినగర్‌లో సమన్వయం కొరవడుతున్నది. రంగారెడ్డినగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో ఇండ్ల మధ్యలో అనుమతిలేని పరిశ్రమలు, పరిశ్రమలు ఉండాల్సిన చోట కమర్షియల్ నిర్మాణాలు వెలుస్తున్నాయి. రంగారెడ్డినగర్ డివిజన్ బ్రైట్‌కాన్సెప్ట్ స్కూల్ సమీపంలోని ప్రధాన రహదారిలో ఇటీవల సెట్‌బ్యాక్ లేకుండా భారీ బిల్డింగ్ నిర్మించారు. భవనానికి అడ్డుగా ఉన్నాయని ఆదివారం పచ్చని చెట్లను నరికివేశారు. ఏపుగా పెరిగిన వాటిని కొట్టేయడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యార్థి చదువుకు చేయూత

భూమిక తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, జూన్ 9: చదువులో ప్రతిభ ఉండి పేదరికంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) చేయూత నిచ్చారు.ప్రతిభావంతులకు నేను అండగా ఉన్నానంటూ నిరూపించారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్-2కు చెందిన కృష్ణ,సంగీతల కుమార్తె భూమిక ఇంజనీరింగ్ 3వ సంవత్సరం చదువుతుంది.కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో తమ కూతురు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించాలంటూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి విన్నవించగా,సానుకూలంగా స్పందించి కేఎస్ఆర్ భూమిక ఫీజు డబ్బులను తాను భరిస్తానంటూ కృష్ణ,సంగీత దంపతులకు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా కేఎస్ఆర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిశ్యత్ కోసం కష్టపడే తల్లిదండ్రుల ఆకాంక్షలను నేరవేర్చాలని సూచించారు. అనంతరం భూమిక తల్లిదండ్రులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహయాదవ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయ పునరుద్ధరణ పనులకు సహకారం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్‌లోని శివాలయం -నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం కేఎస్ఆర్‌ను కలిసి ఆలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులపై చర్చించడం జరిగింది.ఈ సందర్భగా ఆలయానికి రంగులు వేయడం,రాబోవు బోనాల పండుగ నిర్వహించడం గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాసరావు, రాంచందర్ నాయక్, వెంకటేశ్, సీహెచ్.రామోజీ, వి.వి.రమణ, సత్యనారాయణ, లక్ష్మణ్, ఆటో శ్రీను, గౌసుద్దీన్, మెయినుద్దీన్, రామకృష్ణ, ఉష తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కుత్బుల్లాపూర్,జూన్9 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ రాంనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి చౌరస్తా నుంచి బొల్లారం వెళ్లే మార్గంలో వైస్‌షాప్ సమీపంలో ఉన్న సుమారు 30 నుంచి 40 ఏండ్ల వయస్సు మధ్య గల ఉన్న వ్యక్తి క్రీమ్ కలర్ స్మాల్ షర్ట్, నేవిబ్లూ లోయర్, ఎల్లో కలర్ జీసెస్ సిలువ చైన్ ధరించి ఉన్నాడని గుర్తించారు. గత నాలుగు ఐదు రోజుల కిందటనే మృతి చెంది ఉంటాడని, మృతదేహం పూర్తిగా పురుగులు పట్టి ఉందని, గాంధీ వైద్యశాలకు తరలించామని, ఆచూకీ తెలిసిన వారు స్థానిక పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సంప్రదించాలని కోరారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

పీర్జాదిగూడ, జూన్ 9: ప్రజావాణి కార్యక్రమం సోమవారం పీర్జాదిగూడ కార్యాలయంలో పునఃప్రారంభం కానున్నదని మేయర్ జక్క వెంకట్‌రెడ్డి సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తమ సమస్యలను ఆర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

కీసర, జూన్ 9: కీసరదాయర గ్రామానికి చెందిన నక్కా బాబుయాదవ్ మృతిచెందారు. వారి కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎంపీటీసీ రమేశ్‌గుప్త పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయంను అందించారు.

కీసరగుట్టలో నేడు మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, జూన్ 9: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం గర్భాలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లఆలయ చైర్మన్ నాగ లింగంశర్మ తెలిపారు.

21 నుంచి యోగా శిక్షణా తరగతులు

రామంతాపూర్ ,జూన్ 9: ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామంతాపూర్ బాలభారతి స్కూల్‌లో ఈనెల 10 నుంచి 22వ తేదీ వరకు ఉచిత యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా నిపుణులు డాక్టర్ దొడ్ల సత్యారెడ్డి తెలిపారు. ఈ తరగతులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9246173775 సంప్రదించాలన్నారు.

అలుపెరుగని శ్రామికుడు రామోజీరావు

జవహర్‌నగర్, జూన్ 9: అలుపెరుగని శ్రామికుడు రామోజీరావు అని జవహర్‌నగర్ మేయర్ శాంతికోటేష్‌గౌడ్ అన్నారు. రామోజీ సంస్థల అధినేత రామోజీరావు మరణానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ఆదివారం మేయర్ శాంతి ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మోదీ ప్రమాణ స్వీకారానికి తరలిన బీజేపీ నాయకులు

రామంతాపూర్,జూన్ 9: మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమానికి హబ్సిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కక్కిరేణి హరీశ్ పలువురు నేతలు ఆదివారం ఢిల్లీకి తరలివెళ్లారు.

PUBLIC NOTICE

UNDER INSTRUCTIONS of my Client Sri. N.Swamy, S/o Sri N.Balaiah, I hereby caution to the General Public that, he is the absolute owner and possessor of Plot bearing No.76, land admeasuring 375.00 Sq. yards or 313.5 Sq.mtrs in Survey Nos. 585,588,589 & 590, situated at: N.M.D.C Colony, Malkajgiri, the then Malkajgiri Municipality, now under GHMC Malkajgiri Circle & Mandal, the then Ranga Reddy District, now Medchal-Malkajgiri District, by virtue of Registered Gift Deed Doc.No.2922 of 2020 Dt. 30-August 2010 Registered Before SRO Malkajgiri. That, One VLN Shastry, S/o Surya Narayana, fraudulently obtained a false sale deed without having any title in respect of Sy.No.590 vide Regd. Sale Deed Doc.No.202 of 1993 from stranger person and put up false claims over our client's property as aforementioned. That, One M/s Telangana State Financial Corporation Claiming unavailable rights and title through the said VLN Shastry over our client's Property, by taking advantage of invalid/Void Documents, which was obtained by fraud as stated and trying to creating false litigations under the guise of created documents by him and his family. The said persons and their agents do not have any exclusive title or interest over the said property except our client. That, in contravene to our client's lawful Rights/Title and interest over the said land, the said persons V L N Sastry, S/o Surya Narayana, in collusion with M/s Telangana State Financial Corporation may offer for sale of the said entire property by virtue of the said invalid/Void Documents in the general market and if anybody enter into any transactions like, sale, Mortgage, lease and auctions etc., or any purchase of the said property without our client's knowledge/consent for authenticity with regard to the above mentioned property, Our client is not held responsible for any such unlawful transfer/transactions of property and such transfers/transactions are not binding on our client in respect of the said property as our clients have already taken steps to cancel the said fraud Sale Deed. Thus, THE GENERAL PUBLIC, Local village person/s, institutions, Banks, Local and Govt. authorities are hereby cautioned not to deal with any kind of transactions with VLN Shastry, S/o Surya Narayana, or with M/s Telangana State Financial Corporation and their agents or any other person/s claiming through them or anyone individually without consent of our client who is absolute owner and possessor joint owners. If anyone entertained any transactions without consent of our clients, they will be doing so at their own cost and consequences, not binding on our clients for which our clients are in no way responsible in whatsoever manner.

Sd/- **A.ALAVENDAR GOUD, SMT. S.KAVITHA B.PRAVEEN KUMAR, A. VAMSHI KRISHNA,** Advocates
Plot No 59, Syndicate Bank Colony
West Marredpally, Secunderabad -500026.
Mob: 9848049216